# భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)

## తెలంగాణ రాష్ట్ర కమిటీ

**బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు కేంద్ర సర్కార్‌కు వ్యతిరేకంగా అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం 2020, 8 మార్చిని జరుపుకుందాం. కుల,-వర్గ, స్త్రీ,-పురుష వివక్షత లేని, హత్యలు-అత్యాచారాలు లేని మహిళా విముక్తి కోసం, సమసమాజ స్థాపన లక్ష్యంతో పోరాడుదాం. ముస్లీం, దళిత, ఆదివాసి, మహిళ, మైనార్టీ మతాల ప్రజలను బానిసలుగా చేయడానికి తెచ్చిన చట్టాలు ఎన్ఆర్‌సి, సిఎఎ, ఎన్ఆర్‌పిల రద్దు కోసం మిలిటెంట్‌గా పోరాడండి!**

**ప్రియమైన ప్రజలారా!**

ప్రపంచంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం మొదలై 2020 మార్చి 8నాటికి 110 సం॥రాలు కావస్తున్నది. స్త్రీలు కొన్ని హక్కులు సాధించుకున్నప్పటికీ స్త్రీల మౌళిక సమస్యలు పరిష్కారం కాలేదు. సామ్రాజ్యవాదులు, దళారీ పెట్టుబడిదారులు, భూస్వాములు తీవ్రమైన అణచివేతను రాజ్యహింసను, పితృస్వామ్యాన్ని మహిళలపై కొనసాగిస్తున్నారు. ఈ అణచివేతకు వ్యతిరేకంగా పీడిత మహిళలు పోరాడుతున్నారు. పోరాడుతున్న మహిళలందరికి 8 మార్చి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర, కమిటీ ఎర్రెర్రని వందనాలు తెలియజేస్తున్నది.

తెలంగాణలో, కేంద్రంలో అత్యధిక మెజార్టీతో రెండవ ధపా అధికారానికి వచ్చిన కేసీఆర్ టీఆర్ఎస్ ప్రభుత్వం, మోడీ బిజేపి ప్రభుత్వాలు ఎవరిని లెక్క చేయకుండా మహిళలు, దళితులు, ఆదివాసులు, ముస్లీం, మత మైనార్టీల ప్రజల హక్కులను కాలరాస్తూ హిందూ రాజ్య స్థాపన లక్ష్యంతో బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిజాన్ని కొనసాగిస్తున్నారు. ఢిల్లీ నుండి తమిళనాడు, అసోం నుండి మంగుళూరు వరకు అన్ని పట్టణాలలో, యూనివర్సిటీలలో సిఎఎ, ఎన్ఆర్‌సి, ఎన్ఆర్‌పి క్రూరమైన చట్టాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, ముస్లీంలు విద్యార్థి, విద్యార్థినులు ఆందోళనలు చేపట్టారు. దీనితో ప్రదర్శకులపై బిజేపి ప్రభుత్వం మోడీ- అమిత్‌షా అజిత్‌దోవల్ నాయకత్వాన మహిళలు, పిల్లలు, పురుషులు అనే తేడా లేకుండా దాడులు చేసి చావబాదుతున్నారు. ప్రదర్శకులపై పోలీసుల కాల్పుల్లో 30 మందికి పైగా మరణించారు. ఫిబ్రవరి 25వ తారీకున డిల్లీలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వచ్చిన రోజున సిఎఎకు వ్యతిరేకంగా శాంతియుతంగా ప్రదర్శనలు కొనసాగిస్తున్న ప్రజలపై మోడీ ప్రభుత్వం పథకం ప్రకారం ఆర్ఎస్ఎస్ గూండా మూకలు పోలీసుల అండతో తుపాకులతో కాల్పులు జరిపారు. కర్రలు, రాడ్లతో దాడులు చేసి 50 మందికిపైగా ప్రజలను చంపివేశారు. వందలాది మందిని గాయపర్చి ప్రజల ఆస్తులను ధ్వంసం చేశారు. పౌరసత్వ సవరణ చట్టాల లక్ష్యం వివిధ సెక్షన్ల, మతాల మధ్య సాంప్రదాయిక చిచ్చురేపి ప్రజలల్లో చీలికలు తెచ్చి పౌరసత్వం లాక్కొని పౌరసత్వం తొలగించి వారికి ఎలాంటి హక్కులు లేకుండా చేసి తిరిగి మరొక బానిస వ్యవస్థను ఏర్పాటు చేస్తారు వీరే సామ్రాజ్యవాదులకు, దళారీ నిరంకుశ పెట్టుబడిదారులకు కారుచౌకగా శ్రమను అందించే సమూహాలుగా మారిపోతారు. సిఎఎ నూతన చట్టం ద్వారా బిజేపి మోడీ ప్రభుత్వం ముస్లీంలు, దళితులు, ఆదివాసులు, మహిళలు తదితర మైనార్టీ ప్రజల నుండి పౌరసత్వం లాక్కొని వారిని శరణార్థులుగా మార్చుతుంది. అందుకే 8 మార్చి దినోత్సవం సందర్భంగా ఈ చట్టాలను (సిఎఎ) రద్దు చేసే వరకు మహిళలు, మహిళలతో పాటు పీడిత వర్గాల ప్రజలందరూ మిలిటెంట్‌గా పోరాడాలని, పోరాడుతామని శపథం చేయాలని పిలుపునిస్తున్నాం.

మన భారతదేశం నయా వలస రూపంలో వున్న అర్థవలస-అర్థభూస్వామ్య సమాజం ఈ రోజు ఇక్కడ క్రూర భూస్వామ్య, సామ్రాజ్యవాద సంస్కృతి కొనసాగుతున్నది. టీఆర్ఎస్, బిజేపి ప్రభుత్వాలు ఈ సంస్కృతిని కాపాడుతున్నాయి. దీనితో రాష్ట్రంలో, దేశంలో రాజకీయ నాయకుల, గూండాల పోలీసుల లైంగిక హత్యాచారాలు, హత్యలు, యాసిడ్ దాడులు, పరువు హత్యలు, భ్రూణహత్యలు, వరకట్నపు హత్యలు, మహిళలపై కొనసాగుతున్నాయి. మహిళలను బోగవస్తువులుగా అమ్మడం, వేశ్యగా మార్చడం, ఉంచుకోవడం, తిట్టడం సర్వసాధారణంగా కొనసాగుతున్నది. బ్రాహ్మణీయ హిందూత్వ ఫాసిస్టులు మహిళా వ్యతిరేక విలువలు, సంస్కృతి, పితృస్వామ్యాన్ని పునర్ స్థాపించే బావజాలాన్ని తీసుక వస్తున్నారు. సామ్రాజ్యవాదులు, దళారీ పెట్టుబడిదారులు, భూస్వాములు కలిసి దోపిడీ, కులం, పితృస్వామ్యం బ్రాహ్మణీయ హిందూ సంస్కృతిని కలగల్పి మహిళలను రెండవ పౌరులుగా చేసి అణచివేస్తున్నారు. మోడీ ప్రభుత్వంతో కుమ్మక్కై కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణలో మహిళల హక్కుల కోసం పోరాడుతున్న మహిళా నాయకులు దేవేంద్ర, స్వప్న, శిల్ప, రేణుకలను అర్బన్ మావోయిస్టుల పేరుతో అక్రమంగా అరెస్టు చేసి జైళ్ళలో పెట్టింది. పీడిత ప్రజల కోసం, ప్రజాస్వామిక హక్కుల కోసం పోరాడుతున్న వివిధ ప్రజాసంఘాల నాయకులను వివి సార్‌ను, ప్రొ॥ కాశీంను అక్రమంగా ఆరెస్టులు చేసి ఉపా చేసులు మోపీ జైళ్ళలో పెట్టారు.

ఫ్యూడల్ సామ్రాజ్యవాద సంస్కృతి పితృస్వామాన్ని కాపాడుతూ పురుషుడి సౌఖ్యం కోసమే మహిళ పుట్టిందని ఆమె ఇష్టాఇష్టాలతో అభిప్రాయాలను పట్టించుకోవద్దని, గౌరవించవద్దని విచ్చలవిడితనాన్ని బోదిస్తున్నది. ఈ సంస్కృతి వలన మన దేశంలో నిమిషానికో అత్యాచారం జర్గడం సర్వసాధారణ

మైపోయింది. నిర్భయ, దిశ, సమత లాంటి ఘటనలు వందలాదిగా జరిగాయి. జరుగుతున్నాయి. కుల, మత ఆదిపత్య భావజాలంతో మహిళలపై అత్యాచారాలు హత్యలు చేస్తున్నారు. పరువు హత్యలు చేస్తున్నారు.

పాలక వర్గాలు, బ్రాహ్మణీయ హిందూ మతోన్మాదులు, పోలీసు బలగాలు మావోయిస్టు పార్టీ నాయకత్వాన కొనసాగుతున్న ఉద్యమాన్ని, అణచడానికి ఆంధ్ర, తెలంగాణ, దండకారణ్యాలలో 200 మందికి పైగా ఆదివాసీ మహిళలపై, కశ్మీర్, ఈశాన్య రాష్ట్రాలలో వందలాది మంది మహిళలపై అత్యాచారాలు, హత్యలకు పాల్పడ్డారు. అత్యాచారాలకు, హత్యలకు వ్యతిరేకంగా ప్రజా వెల్లువ పెద్ద ఎత్తున కొనసాగుతూ దోషులను కఠినంగా శిక్షించాలి, ఉరితీయాలని డిమాండ్స్ ప్రజల నుండి వచ్చాయి. వీటిని సాకుగా తీసుకొని దోపిడీ పాలకులు పీడిత వర్గాల అత్యాచార నేరగాళ్ళను, ఎన్‌కౌంటర్ల పేరుతో చంపివేశారు. తమ దోపిడీ వర్గానికి చెందిన రాజకీయ నాయకులను, డబ్బు ఉన్న దనికులను ఏమీ అనకుండా కాపాడుతున్నారు. ఎవరూ నేరస్తులుగా పుట్టరు. ఈ సమాజమే నేరస్థులను తయారు చేస్తున్నది. అందుకే నేరస్థులను చంపినా, ఉరితీసినా మహిళ సమస్య పరిష్కారం కాదు. ఈ నేరస్థులను తయారు చేస్తున్న ఈ వ్యవస్థను ఉరితీయాలి. ఈ వ్యవస్థను కాపాడుతున్న భూస్వాములు, దళారీ పెట్టుబడిదారులను, సామ్రాజ్యవాదులను ప్రజాసైన్యంగా ఏర్పడి అంతం చేసి కుల, వర్గ, స్త్రీ, పురుష, వివక్షత లేని సమసమాజాన్ని స్థాపించుకోవడం ద్వారానే మహిళా విముక్తి జరుగుతుంది. సమాజంలో సగం–ఆకాశంలో సగంగా వున్న మహిళ సోదరిలారా ఈరోజు కొనసాగుతున్న విప్లవంలో భాగస్వాములు కావాలని పిలుపునిస్తున్నాం. అప్పుడే నిజమైన స్త్రీ విముక్తి మార్గం ఏర్పడుతుంది. పోరాడితే పోయేది ఏమీలేదు. స్త్రీ విముక్తి జర్గుతుంది. విప్లవం ద్వారానే మహిళ విముక్తి జర్గుతుంది. మహిళలపై అణచివేత కొనసాగిస్తున్న ఈ దోపిడీ పాలక వర్గాలకు మహిళ దినోత్సవాన్ని జర్పుకునే హక్కులేదని తెలియజేస్తున్నాం.

**విప్లవాభినందనలతో**

**అధికార ప్రతినిధి**

**జగన్**